హర హర శంకర ఓం జయ జయ శంకర



శ్రీ–మహాత్రిపురసుందరీ–సమేత–చంద్రమౌలీశ్వరాయ నమః

శ్రీ–వేదవ్యాసాయ నమః

శ్రీమద్–ఆద్య–శంకర–భగవత్పాద–పరంపరాగత–మూలామ్నాయ–సర్వజ్ఞ–పీఠమ్
శ్రీ–కాంచీ–కామకోటి–పీఠమ్
జగద్గురు–శ్రీ–శంకరాచార్య–స్వామి–శ్రీమఠ–సంస్థానమ్
శ్రీమఠీయ–పంచాంగ–సదః వేద–ధర్మ–శాస్త్ర–పరిపాలన–సభా చ

అస్మిన్ కోశే స్థితాః విషయాః శ్రీ–కాంచీ–కామకోటి–పీఠాధిపతి–శ్రీ–శంకరాచార్య–స్వామినామ్ అనుగ్రహేణ, బ్రహ్మశ్రీ–సుందరరామ–వాజపేయినాం మార్గదర్శనేన, అన్యేషాం చ శ్రద్ధాలూనాం సాహాయ్యేన బ్రహ్మశ్రీ–శ్రీరమణ–శర్మణా సంకలితాః

Contributors

Computations and typesetting: Prof Karthik Raman

Reference/technical assistance: Smt Vidya Jayaraman

Translations – English: Brahmashri Dr T Vasudevan, Telugu: Brahmashri Thanjavur Venkatesan, Kannada: Dr Ramprasad, Hindi: Kum Vanchitha Bharanidharan

వేద–ధర్మ–శాస్త్ర–పరిపాలన–సభా

9884655618 8072613857 vdspsabha@gmail.com vdspsabha.org

॥చంద్ర–గ్రహణమ్॥

రాహు–గ్రస్తమ్, తులా–ఆశ్వయుజ–పూర్ణిమా (**28-10-2023**)

గ్రహణ–స్పర్శః 01:05 (పూర్ణిమా–తిథౌ)

గ్రహణ–మోక్షః 02:23 (ప్రథమా–తిథౌ)

స్పర్శః	**01:05**	ఆరంభ–స్నానమ్ (సంకల్పః), తర్పణమ్ (సంకల్పః), జపః
మధ్యమ్/ఉన్మీలనమ్	**01:44**	దానమ్ (సంకల్పః)
మోక్షః	**02:23**	మోక్ష–స్నానమ్ (సంకల్పః)

గ్రహణ–ప్రమాణమ్ 12%

గ్రహణ–బాధితాని నక్షత్రాణి — రేవతీ, అశ్వినీ, అపభరణీ, మఘా, మూలమ్।
గ్రహణ–బాధితాః రాశయః — అధికమ్ – మేషః, వృషభః, కన్యా, మకరః। మధ్యమమ్ – సింహః, తులా, మీనః

(శాంతి–శ్లోకాః)

ఈ గ్రహణానికి గమనికలు

ఆహార నియమాలు

- ఒక జామము అనేది పగలు లేక రాత్రిలో నాలుగవ వంతు (సుమారుగా 3 గంటలు).
- మునుపటి పగటిపూట ఆఖరి జామమునకు (సుమారుగా 3 గంటల) ముందు ఆహారం తీసుకోవచ్చును.
- ఈ ప్రకారం ఆ రోజున చేయవలసిన పౌర్ణమి తిథి శ్రాద్ధాన్ని కూడా ఆలోపు పూర్తి చేసుకోవలెను.
- ఆ రోజు రాత్రి ఆహారం తీసుకొనరాదు.

- రాత్రి ఆహారం చేయకుండా ఉండలేని బాలులు వృద్ధులు వీలైంత వరుకు రాత్రి ముందు భాగములోనే గంజి లాంటి అల్ప ఆహారము పుచ్చుకోవడం ఆనవాయితీ.

- అది కూడా గ్రహణానికి పూర్వ జామమున (రాత్రి సుమారుగా 9 గంటలకు పైన) తీసుకోరాదు.

- కచ్చితంగా గ్రహణ సమయములో ఆహారము చేయరాదు.

సరైన గ్రహణ అనుష్ఠాన సమయం

- నవీన ప్రచురణలు ఈ గ్రహణం యొక్క సమయంగా 23:32 నుండి 03:56 వరకు చూపుతున్నాయి. కాని అది కంటికి కనిపించని అపచ్ఛాయ గ్రహణ గ్రహణ స్థితిని కలిపినది. **01:05 నుండి 02:23 వరుకు** అనేదే కంటికి కనిపించే ప్రచ్ఛాయ గ్రహణ స్థితియొక్క సరైన, అనుష్ఠాన యోగ్యమైన గ్రహణ సమయం.

ఇక తరువాత భారతములో కనిపించే గ్రహణములు

- తదుపరి చంద్ర గ్రహణము రెండు వత్సరాల తర్వాత విశ్వావసు వత్సరం సింహ భాద్రపద పౌర్ణమి, 2025 సెప్టెంబర్ 7 ~ 8 రాత్రి.

- తదుపరి సూర్య గ్రహణము ఇక ఐదు సంవత్సరాలు తర్వాత ప్లవంగ నామ సంవత్సరం కటక ఆషాఢ అమావాస్య, 2027 ఆగస్ట్ 2.

అన్ని గ్రహణములకు కొన్ని సూచనలు

జ్యోతిష్య వివరములు

- భూమియొక్క నీబ చంద్రుని పై పడుట చేత చంద్రగ్రహణం ఏర్పడును.అందువలన మనం ఏ చోటనుండు చూస్తున్నామో దానిని బట్టి ప్రారంభ ముగింపు కాలములు మారదు.

- చంద్రుని నీడ భూమిపై పడుట చేత సూర్యగ్రహణం ఏర్పడును. ఆ నీడ భూమిపై జరుగుట చేత ప్రతి ఒక్క చోటను ప్రారంభ ముగింపు కాలము మారుబడును.

- అమావాస్య–ప్రథమ లేక పౌర్ణమి–ప్రథమ తిథుల సంధికి పర్వ అని పేరు.

- పూర్తి భూమిని తీసుకుంటే ఈ పర్వకు ముందుగా అమావాస్యలో ఒక చోట ప్రారంభించి ఇంకొక చోట పూర్తియగును. కానీ సూచించబడిన ఊరి విషయము వేఱు. ప్రొద్దున్నే ఏర్పడే గ్రహణము అమావాస్యకు లోపలే పాడ్యమికు ముందే ముగించవచ్చు. సాయంకాలం ఏర్పడే గ్రహణము అమావాస్యకు తర్వాత కూడా పాడ్యమియందు ప్రారంభము గావచ్చును.

□

- చంద్ర గ్రహణానికయితే పూర్తి భూమికి ఒకే ప్రారంభ ముగింపు సమయము గావున ఎప్పుడూ కూడా పర్వకు ముందుగా పౌర్ణమిలో ప్రారంభమై తర్వాత పాడ్యమియందు ముగించును.

- గ్రస్త ఉదయ విషయములో మన ఊర్లో సూర్యుడో చంద్రుడో ఉదయ అగుటకు ముందుగానే గ్రహణము ప్రారంభమగును.అయితే ఉదయం తర్వాతే మనకు చూడవచ్చు అనేది మనకి తెలిసినదే.

- గ్రస్త అస్తమన విషయములో మన ఊర్లో సూర్యుడో చంద్రుడో అస్తమనము అయిన తర్వాత గ్రహణము పూర్తయగును. అయితే అస్తమనము వరకే మనము చూడవచ్చును అనేది మనకి తెలిసినదే.

- చంద్రగ్రహణ విషయములో (సూర్యుని ఒక భాగం మాత్రమే దాచబడును) భూమియొక్క ఉపచ్ఛాయతో మన కంటికి కనిపించే విధముగా చంద్రుని రంగు మారదు. అందువలన దీనికి అనుష్ఠానము లేదు.

భోజన నియమాలు

- సూర్యగ్రహణము సంభవించే ఝామమునకు నాలుగు ఝామములు (≈12 గంటలు) ముందుగా ఎటువంటి ఆహారము చేయరాదు. చంద్రగ్రహణమునకు మూడు ఝామములు (≈9 గంటలు) ముందుగా చేయరాదు.

- సూర్య గ్రస్త ఉదయానికి ముందు రాత్రిసమయములోను చంద్ర గ్రస్త ఉదయ ముందు పగటి సమయములోను ఆహారం చేయరాదు.

- సూర్యగ్రస్త అస్తమనానికి తర్వాత రాత్రిపూటను చంద్రగ్రస్త అస్తమనానికి తర్వాత పగటిపూటను ఆహారము చేయరాదు.

- బాలురు (≈7 వయస్సు) వృద్ధులకు (≈70 వయస్సు) వ్యాధియస్థులకు ఈ నియమము లేదు. ఈ విధమున పూర్తిగా నిరాహారముగా ఉండలేని వాళ్ళు పాలు, పండ్లు వంటి లఘువైన ఆహారమును స్వీకరించవచ్చును. గ్రహణమునకు ముందు ఝామములో (≈3 గంటలు) అది కూడా నిషేధమే.

- ఎవ్వరూ కూడా కచ్చితముగా గ్రహణ పుణ్యకాలములో ఆహారము చేయరాదు.

- నీళ్ళు, పక్వముకాని పదార్థములు వీటి శుద్ధి కొరకు వాటిపై దర్భలు వేసియుంచేది పెద్దల సాంప్రదాయకము. అలా ఉంచిన పదార్థాలను గ్రహణానంతరం వాడుకోవచ్చును. కాని గ్రహణ సమయానికి పూర్వమే వండిన పదార్థములు పనికిరావు.

అనుష్ఠాన ప్రారంభము

- గ్రహణ ఆరంభానికి ముందుగానే మడివస్త్రములు,వైదిక కర్మానుష్ఠానానికి కావలసిన ఆసనము,పంచపాత్ర ఉద్ధరిణి,పళ్ళెములు వీటిని సిద్ధపరుచుకోవలెను. తిలతర్పణములు వదిలడు వారు వాటికి కావలసిన తిలములు, దర్భలు, పుస్తకములు వీటిని సిద్ధపరుచుకోవలెను.

- గ్రహణము ప్రారంభమైన తరువాత సచేలముగా (కట్టుకున్న వస్త్రముతో) స్నానము చేయవలెను. వైదిక కర్మానుష్ఠానానికి కావలసిన శుభ్రమైన నీళ్ళు సిద్ధపరుచుకోవలెను. మడివస్త్రములు ధరించుకోవలెను.

గ్రహణ ఆశౌచము

- గ్రహణము విడిచిన పిదప స్నానము చేయువరకు జపతపముల సామగ్రి తప్ప మిగిలిన వస్తువులను తాకరాదు. ముఖ్యముగా పడకలు/గుడ్డలను తాకరాదు. తాకినచో వాటిని తడిసిన పిదపే ఉపయోగించవలెను. దీనినే గ్రహణాశౌచము అందురు.

- మిగిలిన ఆశౌచము అనగా జాత/మృతాశౌచములు కలిగిన వాళ్ళు కూడా గ్రహణ సమయమున వైదిక కర్మానుష్ఠానానికి కావలసిన శుద్ధి పొందుదురు. కావున వాళ్ళ కూడా యథావత్తుగా ఆచరించవలెను. రజస్వల స్త్రీలకు కూడా వేరే నీళ్ళతో స్నానము కలదు.

గ్రహణ శ్రాద్ధము

○ గ్రహణ కాలమున పితృ శ్రాద్ధ తర్పణములు కచ్చితముగా ఆచరించవలెను. రాత్రిలో సంభవించే చంద్రగ్రసణమునకు కూడా ఇదే నియమము.

○ సూర్యగ్రహణ విషయములో అమావాస్య శ్రాద్ధము/తర్పణము చేసే రోజున వస్తే రెండు సిద్ధాంతాలు ఉన్నాయి.

○ పలు గ్రంథములలో గ్రహణ శ్రాద్ధము కూడా అమావాస్య శ్రాద్ధము వలనే ఎట్లనగా స్త్రీ వర్గమును భర్తతో కలిపి తృప్తి పరుచుట మాత్రమే గానీ ప్రత్యేక వరణము లేదు. అట్లయితే గ్రహణ శ్రాద్ధము మాత్రమే.

○ ఇంకొక సంప్రదాయములో గ్రహణ శ్రాద్ధములో (అమావాస్య శ్రాద్ధములో కాదు) స్త్రీ వర్గమునకు విడిగా వరణము చేయవలను అని ఉన్నది. అట్లయితే గ్రహణ శ్రాద్ధము మరియు అమావాస్య శ్రాద్ధము రెండూ విడివిడిగా చేయవలెను.

○ ఎవరెవరు ఏ సంప్రదాయ ప్రకారం గ్రహణశ్రాద్ధము చేయుదురో దాని ప్రకారం నిర్ణయము చేసుకోవలసినది.

○ గ్రహణము రోజున చేయవలసిన ప్రతి సాంవత్సరీక శ్రాద్ధాన్ని తర్వాత రోజున చేసే ప్రమేయం ఉండవచ్చును. పంచాంగములను చూసి తెలుసుకొనుము.

పుణ్యకాలములో చేయవలసినవి/చేయరానివి

○ గ్రహణ సమయమున వృథా కార్యములు చేయటను తోసిపుచ్చండి. ఇది ప్రార్థన అనుష్ఠానములకు తగిన సమయం.

○ సంధ్యా కాలము గ్రహణము ఏర్పడినచో మధ్యలో సంధ్యావందనము అవశ్యముగా చేయవలెను. సూర్య ఉదయ అస్తమనములకు ముందుగా అర్ఘ్యము ఇచ్చిన తర్వాత జపములు చేయవలెను.

○ గ్రహణ సమయమున చేసెడి జపము ఎక్కువ రెట్లు ఫలితములు ఇచ్చును. మంత్రోపదేశము స్వీకరించుటకు మంచి తరుణము ఇది.

○ గ్రహణ కాలమున నిదురించుట శారీరకమైన ప్రకృతి వైపరీత్యాలు చేయరాదు. కావున మలమూత్ర విసర్జనలు ముందుగానే చేసుకొన వలెను.

- గ్రహణ పుణ్యకాలమందు చేసే దానములు మిక్కిలి ఫలితములు ఇచ్చును. కావున వీలయినంత దానములు చేయవలెను.

- గ్రహణ పుణ్యకాలమందు సర్వ జలాశయములు స్నానాది అనుష్ఠానములకు గంగనీటితో సమానమగును. వేదపండితులందరూ బ్రహ్మతో కాని వ్యాసునితో సమానం. దానములన్నియూ భూదానానికి సమానం. అన్ని ఊర్లు కురుక్షేత్రానికి సమానం. కావున ఎక్కడ ఉన్నా స్నాన దాన జపాది అనుష్ఠానములను చేయవలెను.

- అష్టదిక్పాలకులను గ్రహణ దోష నివారణకు సంబంధించిన ప్రార్థన శ్లోకములను పఠించవలెను. ఆ శ్లోకములు క్రింద ఇవ్వబడినవి.

- కాలపరిమాణములో చిన్ని గ్రహణ విషయములో ఎంత సాధ్యమో వాటిని చేయవలెను. తక్కువ పక్షముగా సంక్షేపమైన సంకల్పము చెప్పి ప్రారంభ స్నానము చేసి దానము ఎత్తి పెట్టవచ్చును. గ్రహణశ్రాద్ధ/ తర్పణ సంకల్పాన్ని అయినా పుణ్యకాలము లోపల చేసినయెడల మిగిలినవి పుణ్యకాలము పూర్తి అయినా చేయవచ్చును.

- గ్రహణాన్ని ప్రత్యక్షముగా చూడరాదు. వస్త్రమును అడ్డుగా పెట్టి చూడవచ్చును. నీటిలోనో తైలములోనో ప్రతిఫలింప చేసి చూడవచ్చును.

- గర్భిణీ స్త్రీలు సూర్య/చంద్ర కాంతి తన శరీరములో పడకుండా ఇంటి లోపల ఉండవలెను. కావున వాళ్ళు పై చెప్పిన విధముగా కూడా గ్రహణాన్ని చూడరాదు. గర్భములోనున్న శిశు రక్షణ కొరకు భగవన్నామ జపం,స్తోత్రములు పఠించవలెను.

- గ్రహణము విడిచిన తరువాత కట్టుకున్న బట్టలతో మోక్షస్నానము చేయవలెను. ఈ మోక్ష స్నానము చాల ముఖ్యమైనది. లేనిచో తరువాత వచ్చే గ్రహణము వరకు ఆశౌచము వదలదు.

- గ్రస్త అస్తమన విషయములో జ్యోతిష శాస్త్ర ప్రకారం చెప్పబడిన మోక్షకాలానికి తర్వాత మోక్షస్నానము చేయవలెను. పిదప ఔపాసనము సర్పబలి మొదలగు స్మార్త అనుష్ఠానములు సాయందోహం మొదలైన శ్రౌత అనుష్ఠానమలు చేయవలెను.

- **గ్రహణశాంతి**

- ఏ నక్షత్రంలో గ్రహణము సంభవించునో దానికి ముందు వెనుక నక్షత్రములు 10వ (అనుజన్మ)19 వ (త్రిజన్మ)నక్షత్రములకు దోషము సంభవించును. ఆయా నక్షత్రములో జన్మించిన వాళ్ళకు పూర్వ కర్మ స్వభావమును అనుసరించి రాబోయే శ్రమములు సూచించబడుచున్నది. కావున వాళ్ళు మిక్కిలి ప్రయత్నముతో ప్రాయశ్చిత్తములు చేసుకోవలెను.

- ముందు చెప్పినట్లు నక్షత్రములో జన్మించిన వాళ్ళు శాంతి చేసుకోవలెను. సులభైన శాంతి పద్ధతి క్రింద ఇవ్వబడినది.

పుణ్యకాలనిర్ణయము

- సూర్య చంద్రులను మేఘం మొదలగు కారణాలవల్ల చూచుటకు వీలుకానియెడల జ్యోతిష్య శాస్త్ర తీర్మానాన్ని అనుసరించి ప్రారంభం ముగుంపు వరకు పుణ్యకాలము.

- గ్రస్తోదయ విషయములో సూర్యుడో చంద్రుడో ఉదయమైన తర్వాతే పుణ్యకాలము.గ్రస్త అస్తమన విషయములో సూర్యుడో చంద్రుడో అస్తమనము అగు వరకే పుణ్యకాలము. ఎట్లనగా గ్రహణము కంటికి తెలిసే సమయం పుణ్యకాలము.

- గ్రస్త అస్తమన విషయములో పుణ్యకాలము పూర్తి అయినా కూడా ముందుగా ప్రారంభించిన సంధ్యా జపాన్ని చేయవచ్చును.

- గ్రహణతర్పణాన్ని కృష్ణపక్షమున చేయవలెను అని ఆచారం. కానీ ముందుగా చెప్పిన ప్రకారము అమావాస్య పూర్తి అయిన తరువాత కూడా సూర్యగ్రహణము ప్రారంభించడానికి సాధ్యమున్నందు వలన పైగా చంద్రుని గ్రస్తామన విషయములోని ఉది ఎల్లప్పుడూ సాధ్యము అని చెప్పలేము. కానీ గ్రహణము సంభవించినది కావున అనుష్ఠానం ఆవశ్యకం. కనుక కృష్ణపక్షము లేకపోయినా చేయవలెను.

- సూర్యగ్రహణము ఆదివారంనాడు లేక చంద్రగ్రహణము సోమవారంనాడు (సోమవారం ఉదయం నుండి మంగళవారం ఉదయం వరకు) వచ్చిన యెడల దానికి చూడామణి గ్రహణము అని పేరు. ఇది మిక్కిలి ఫలములను ఇచ్చును.

- ఇచ్చట ఇవ్వబడిన ఉదయ/అస్తమన కాలములు మన సంప్రదాయ ప్రకారం గణించబడినవి. క్షితిజానికి దగ్గర ఉన్న గాలి వలన కిరణాలు వంకర అవడంతో ఈ అపవర్తనాన్ని తీసుకోలేదు. ఎందుకంటే ఆ పరిమాణాన్ని మనం ముందుగా

తీర్మానించ లేము. కొత్త ముద్రణలో ఇంచుమించుగా అప్రవర్తనాన్ని గణించి ఉదయాన్ని కొన్ని నిమిషాలు ముందుగాను అస్తమనాన్ని కొన్ని నిమిషాలు తర్వాత చూపడమైనది. అనుష్ఠానానికి సంప్రదాయ సిద్ధమైన కాలాన్ని ఎంచుకోండి.

॥గ్రహణ-ఆరంభ-స్నాన-సంకల్పః॥

ఆచమనమ్। శుక్లాంబరధరం + శాంతయే। ప్రాణాయామః।

॥ స్వల్పకాల-గ్రహణే లఘు-సంకల్పః ॥

మమోపాత్త-సమస్త-దురిత-క్షయ-ద్వారా శ్రీపరమేశ్వర-ప్రీత్యర్థం భారత-వర్షే భరత-ఖండే (_____-నద్యాః _____ తీరే / _____-పుణ్య-తీర్థే) **శోభన**-నామ-సంవత్సరే **దక్షిణాయనే శరద్**-ఋతౌ **తులా**-మాసే **శుక్ల**-పక్షే (౦౧:౫౪) / **కృష్ణ**-పక్షే **పౌర్ణమాస్యాం** (౦౧:౫౪) / **ప్రథమాయామ్** శుభతిథౌ **స్థిర**వాసరయుక్తాయాం **అశ్వినీ**-నక్షత్రయుక్తాయాం **సిద్ధి**-యోగయుక్తాయాం **బవ**-కరణ- (౦౧:౫౪) / **బాలవ**-కరణ)యుక్తాయామ్ ఏవం-గుణ-విశేషణ-విశిష్టాయామ్ అస్యాం **పౌర్ణమాస్యాం** (౦౧:౫౪) / **ప్రథమాయామ్** శుభతిథౌ - చంద్ర-గ్రహణ-పుణ్య-కాలే గ్రహణ-ఆరంభ-స్నానమ్ అహం కరిష్యే।

॥ దీర్ఘకాల-గ్రహణే మహా-సంకల్పః ॥

తదేవ లగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ।
విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతేరంఘ్రియుగం స్మరామి॥

అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాగతోఽపి వా।
యః స్మరేత్పుండరీకాక్షం స బాహ్యాభ్యంతరః శుచిః॥

మానసం వాచికం పాపం కర్మణా సముపార్జితమ్।
శ్రీరామః స్మరణేనైవ వ్యపోహతి న సంశయః॥
శ్రీరామ రామ రామ।

తిథిర్విష్ణుస్తథా వారో నక్షత్రం విష్ణురేవ చ।
యోగశ్చ కరణం చైవ సర్వం విష్ణుమయం జగత్॥
శ్రీహరే గోవింద గోవింద గోవింద।

మమోపాత్త-సమస్త-దురిత-క్షయ-ద్వారా శ్రీపరమేశ్వర-ప్రీత్యర్థమ్, శ్రీ-భగవతః విష్ణోః నారాయణస్య అచింత్యయా అపరిమితయా శక్త్యా ధ్రియమాణస్య

మహాజలౌఘస్య మధ్యే పరిభ్రమతామ్ **అనేకకోటిబ్రహ్మాండానామ్ ఏకతమే** పృథివీ-అప్-తేజో-వాయు-ఆకాశ-అహంకార-మహద్-అవ్యక్తైః ఆవరణైః ఆవృతే అస్మిన్ మహతి బ్రహ్మాండ-కరండ-మధ్యే చతుర్దశ-భువన-అంతర్గతే భూ-మండలే జంబూ-ప్లక్ష-శాక-శాల్మలి-కుశ-క్రౌంచ-పుష్కరాఖ్య-సప్త-ద్వీప-మధ్యే **జంబూ-ద్వీపే** భారత-కింపురుష-హరి-ఇలావృత-రమ్యక-హిరణ్మయ-కురు-భద్రాశ్వ-కేతుమాలాఖ్య-నవ-వర్ష-మధ్యే **భారత-వర్షే** ఇంద్ర-చేరు-తామ్ర-గభస్తి-నాగ-సౌమ్య-గంధర్వ-చారణ-భరతాఖ్య-నవ-ఖండ-మధ్యే **భరత-ఖండే** సుమేరు-నిషధ-హేమకూట-హిమాచల-మాల్యవత్-పారియాత్రక-గంధమాదన-కైలాస-వింధ్యాచలాది-**అనేకపుణ్యశైలానాం మధ్యే** దండకారణ్య-చంపకారణ్య-వింధ్యారణ్య-వీక్షారణ్య-శ్వేతారణ్య-వేదారణ్యాది-**అనేక-పుణ్యారణ్యానాం మధ్యే** కర్మభూమౌ రామసేతుకేదారయోః మధ్యే భాగీరథీ-యమునా-నర్మదా-త్రివేణీ-మలాపహారిణీ-గౌతమీ-కృష్ణవేణీ-తుంగభద్రా-కావేర్యాది-**అనేక-పుణ్యనదీ-విరాజితే** ఇంద్రప్రస్థ-యమప్రస్థ-అవంతికాపురీ-హస్తినాపురీ-అయోధ్యాపురీ-ద్వారకా-మథురాపురీ-మాయాపురీ-కాశీపురీ-కాంచీపుర్యాది-**అనేకపుణ్యపురీ-విరాజితే** - సకల-జగత్-స్రష్టుః పరార్ధద్వయ-జీవినః **బ్రహ్మణః ద్వితీయ-పరార్ధే** పంచాశద్-అబ్దాదౌ ప్రథమే వర్షే ప్రథమే మాసే ప్రథమే పక్షే ప్రథమే దివసే అహ్ని ద్వితీయే యామే తృతీయే ముహూర్తే స్వాయంభువ-స్వారోచిష-ఉత్తమ-తామస-రైవత-చాక్షుషాఖ్యేషు షట్సు మనుషు అతీతేషు సప్తమే **వైవస్వత-మన్వంతరే** అష్టావింశతితమే కలియుగే ప్రథమే పాదే అస్మిన్ వర్తమానే వ్యావహారికాణాం ప్రభవాదీనాం షష్ట్యాః సంవత్సరాణాం మధ్యే

శోభన-నామ-సంవత్సరే **దక్షిణాయనే శరద్**-ఋతౌ **తులా**-మాసే **శుక్ల**-పక్షే (౦౧:౫౪) / **కృష్ణ**-పక్షే **పౌర్ణమాస్యాం** (౦౧:౫౪) / **ప్రథమాయామ్** శుభతిథౌ **స్థిర**వాసరయుక్తాయాం **అశ్వినీ**-నక్షత్రయుక్తాయాం **సిద్ధి**-యోగయుక్తాయాం **బవ**-కరణ- (౦౧:౫౪) / **బాలవ**-కరణ)యుక్తాయామ్ ఏవం-గుణ-విశేషణ-విశిష్టాయామ్ అస్యాం **పౌర్ణమాస్యాం** (౦౧:౫౪) / **ప్రథమాయామ్** శుభతిథౌ -

అనాది-అవిద్యా-వాసనయా ప్రవర్తమానే అస్మిన్ మహతి సంసారచక్రే విచిత్రాభిః కర్మగతిభిః విచిత్రాసు యోనిషు పునఃపునః అనేకధా జనిత్వా కేనాపి పుణ్యకర్మ-విశేషేణ ఇదానీంతన-మానుష-ద్విజజన్మ-విశేషం ప్రాప్తవతః మమ -

జన్మాభ్యాసాత్ జన్మప్రభృతి ఏతత్-క్షణ-పర్యంతం బాల్యే కౌమారే యౌవనే మధ్యమే వయసి వార్ధకే చ జాగృత్-స్వప్న-సుషుప్తి-అవస్థాసు మనో-వాక్-కాయాఖ్య-త్రికరణచేష్టయా కర్మేంద్రియ-జ్ఞానేంద్రియ-వ్యాపారైః సంభావితానామ్ ఇహ జన్మని జన్మాంతరే చ జ్ఞానాజ్ఞాన-కృతానాం మహాపాతకానాం మహాపాతక-అనుమంతృత్వాదీనాం

సమపాతకానామ్ ఉపపాతకానాం మలినీకరణానాం గర్హ్యధన-ఆదాన-ఉపజీవనాదీనామ్ అపాత్రీకరణానాం జాతిభ్రంశకరాణాం విహితకర్మత్యాగ-నిందితసమాచరణాదీనాం జ్ఞానతః సకృత్ కృతానామ్ అజ్ఞానతః అసకృత్ కృతానాం సర్వేషాం పాపానాం సద్యః అపనోదనార్థం -

మహాగణపత్యాది-సమస్త-వైదిక-దేవతా-సన్నిధౌ (____-నద్యాః ____ తీరే / ____-పుణ్య-తీర్థే) చంద్ర-గ్రహణ-పుణ్య-కాలే గ్రహణ-ఆరంభ-స్నానమ్ అహం కరిష్యే। (అప ఉపస్పృశ్య।)

గంగా గంగేతి యో బ్రూయాద్యోజనానాం శతైరపి।
ముచ్యతే సర్వపాపేభ్యో విష్ణులోకం స గచ్ఛతి॥

గంగే చ యమునే చైవ గోదావరి సరస్వతి।
నర్మదే సింధు కావేరి జలేఽస్మిన్ సన్నిధిం కురు॥

అతిక్రూర మహాకాయ కల్పాంతదహనోపమ।
భైరవాయ నమస్తుభ్యమ్ అనుజ్ఞాం దాతుమ్ అర్హసి॥
(ప్రోక్షణ-మంత్రాః / స్నాన-మంత్రాః)

(స్నాత్వా వస్త్రం ధృత్వా కులాచారవత్ పుండ్రధారణం చ కృత్వా ఆచమ్య జపం కుర్యాత్।)

॥తర్పణ-సంకల్పః॥

అపవిత్రః పవిత్రో వా + పుణ్యతిథౌ
(ప్రాచీనావీతీ) గోత్రాణామ్ + పుణ్యతిథౌ
చంద్ర-గ్రహణ-పుణ్య-కాలే వర్గద్వయ-పితౄన్ ఉద్దిశ్య తిల-తర్పణం కరిష్యే।

॥గ్రహణ-శాంతి-శ్లోకః॥

గ్రహణ-బాధితాని నక్షత్రాణి — రేవతీ, అశ్వినీ, అపభరణీ, మఘా, మూలమ్।
గ్రహణ-బాధితాః రాశయః — అధికమ్ - మేషః, వృషభః, కన్యా, మకరః। మధ్యమమ్ - సింహః, తులా, మీనః

ఇంద్రోఽనలో దండధరశ్చ రక్షః ప్రాచేతసో వాయు-కుబేర-శర్వాః।
మజ్జన్మ-ఋక్షే మమ రాశి-సంస్థే చంద్రోపరాగం శమయంతు సర్వే॥

ముందు చెప్పిన రాశి నక్షత్రాలలో పుట్టినవాళ్ళు శాంతి చేసుకొనవలెను.
పై శ్లోకాన్ని ఒక బట్టలోనో తాటాకులోనో వ్రాసి స్వల్పమైన ఆవృత్తి చేసి గ్రహణ సమయమున నుదుట కట్టుకొనవలెను.

గ్రహణము చంద్రునికి.చంద్రునికి ప్రీతికరమైనది వడ్లు. గ్రహించేవాడు రాహు.రాహు ప్రీతికరమైనది మినుములు.
కనుక గ్రహణము ముగించిన తర్వాత శ్లోకము వ్రాసిన తాటిఆకుని ఈ ద్రవ్యములతో సహ దానము చేయవలెను.

క్రింది ఎనిమిది శ్లోకములను వీలైనంత వరకు పారాయణ చేయండి.

॥గ్రహణ–పరిహార–శ్లోకాః॥

యోఽసౌ వజ్రధరో దేవః ఆదిత్యానాం ప్రభుర్మతః।
సహస్రనయనః శక్రః గ్రహపీడాం వ్యపోహతు॥౧॥

ముఖం యః సర్వదేవానాం సప్తార్చిరమితద్యుతిః।
చంద్రసూర్యోపరాగోత్థామ్ అగ్నిః పీడాం వ్యపోహతు॥౨॥

యః కర్మసాక్షీ లోకానాం యమో మహిషవాహనః।
చంద్రసూర్యోపరాగోత్థాం గ్రహపీడాం వ్యపోహతు॥3॥

రక్షోగణాధిపః సాక్షాత్ ప్రలయానలసన్నిభః।
ఉగ్రః కరాలో నిర్ఋతిః గ్రహపీడాం వ్యపోహతు॥౪॥

నాగపాశధరో దేవః సదా మకరవాహనః।
వరుణో జలలోకేశో గ్రహపీడాం వ్యపోహతు॥౫॥

యః ప్రాణరూపో లోకానాం వాయుః కృష్ణమృగప్రియః।
చంద్రసూర్యోపరాగోత్థాం గ్రహపీడాం వ్యపోహతు॥౬॥

యోఽసౌ నిధిపతిర్దేవః ఖడ్గశూలధరో వరః।
చంద్రసూర్యోపరాగోత్థం కలుషం మే వ్యపోహతు॥౭॥

యోఽసౌ శూలధరో రుద్రః శంకరో వృషవాహనః।
చంద్రసూర్యోపరాగోత్థం దోషం నాశయతు ద్రుతమ్॥౮॥

❁

॥దాన-సంకల్పః॥

మమోపాత్త + ప్రీత్యర్థం _____గోత్రోద్భవస్య / గోత్రోద్భవాయాః _____నక్షత్రే _____రాశౌ జాతస్య / జాతాయాః _____శర్మణః / నామ్నః / నామ్న్యాః చంద్ర-గ్రహణ-కాలిక-రాశి-నక్షత్రాది-సూచితతయా సంభావితస్య సర్వవిధస్య అనిష్టస్య పరిహారార్థం యథాశక్తి హిరణ్యదానం కరిష్యే।

హిరణ్యగర్భగర్భస్థం హేమబీజం విభావసోః।

అనంతపుణ్యఫలదమ్ అతః శాంతిం ప్రయచ్ఛ మే॥

_____గోత్రోద్భవస్య / గోత్రోద్భవాయాః _____నక్షత్రే _____రాశౌ జాతస్య / జాతాయాః _____శర్మణః / నామ్నః / నామ్న్యాః చంద్ర-గ్రహణ-కాలిక-రాశి-నక్షత్రాది-సూచితతయా సంభావితస్య సర్వవిధస్య అనిష్టస్య పరిహారార్థమ్ ఇదం హిరణ్యం సదక్షిణాకం సతాంబూలం బ్రాహ్మణాయ – తుభ్యమ్ / మనసా ఉద్దిష్టాయ / యస్మై కస్మై చిద్ – అహం సంప్రదదే న మమ॥

॥మోక్ష-స్నాన-సంకల్పః॥

మమోపాత్త-సమస్త-దురిత-క్షయ-ద్వారా శ్రీపరమేశ్వర-ప్రీత్యర్థం చంద్ర-గ్రహణ-మోక్ష-స్నానం కరిష్యే।

❀❀❀